रेलवे भर्ती बोर्ड / RAILWAY RECRUITMENT BOARDS

सीईएन - 07/2025 - एनटीपीसी पूर्व-स्नातक स्तर - CEN - 07/2025 - NTPC UNDER GRADUATE LEVEL

# RRB NTPC Undergraduate 2025

## Undergraduate Level · CEN 07/2025 · CBT-2 · Question Paper

**Telugu**

Complete Paper · 120 Questions · Official Answer Key

## About this Compilation

This booklet contains the complete question paper of the **RRB NTPC Undergraduate 2025 CBT-2** examination in **Telugu**, with the correct option marked as per the official answer key.

✓ Correct option (highlighted green)

### How to use

- Use the **Index** page to jump directly to any set (clickable).
- Questions appear section by section in the order of the paper, numbered 1 onward.
- Diagram and wide-table questions appear at full width at the end of their section.
- The correct answer is highlighted in green with a tick.

### More from QMaths

Check your marks, normalized score and zone-wise rank free at **rank.qmaths.in**. Master English vocabulary with the **Blackbook** app.





***Toppers' Choice, Blackbook of English Vocabulary, Now available in App format : DOWNLOAD NOW***

# Index — All Sets (click to open)

Set 1 17 Sep 2026
9:30 AM - 11:00 AM

## General Awareness

50 Questions • Answer Key

**Q1** General Awareness

గాలప్ మరియు UN సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సొల్యూషన్స్ నెట్‌వర్క్ (UN SDSN) భాగస్వామ్యంతో 'వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్(ప్రపంచ సంతోష నివేదిక) 2026'ను ఏ సంస్థ ప్రచురించింది?

A. ఆర్థిక సహకార మరియు అభివృద్ధి సంస్థ
B. ప్రపంచ ఆర్థిక వేదిక
C. వెల్‌బీయింగ్ రీసెర్చ్ సెంటర్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ✓
D. ప్రపంచ బ్యాంకు

**Q2** General Awareness

'పునరుత్పాదక ఇంధన గణాంకాలు' (రెన్యూవబుల్ ఎనర్జీ స్టాటిస్టిక్స్) 2026 ప్రకారం, పునరుత్పాదక ఇంధన స్థాపిత సామర్థ్యం(ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ) విషయంలో భారతదేశం యొక్క ప్రపంచ ర్యాంక్ ఎంత?

A. మూడవ ✓
B. ఐదవ
C. నాల్గవ
D. రెండవ

**Q3** General Awareness

దక్షిణ, ఆగ్నేయ మరియు తూర్పు ఆసియాలోని రుతుపవన ప్రాంతాలలో అవలంబించే సాంద్ర జీవనాధార వ్యవసాయం యొక్క లక్షణాన్ని ఈ క్రింది వాటిలో ఏది సరిగ్గా గుర్తిస్తుంది?

A. పోడు(షిఫ్టింగ్) వ్యవసాయం మరియు దీర్ఘకాలిక బీడు భూములతో కూడిన విరళ పొలాలు
B. ఎగుమతి పంటలు మరియు కూలీలతో కూడిన విస్తారమైన తోటల పెంపకం
C. విస్తృత పశుగ్రాసం మరియు యాంత్రీకరణతో కూడిన పెద్ద పొలాలు
D. ఎక్కువ శ్రమ మరియు బహుళ పంటల సాగుతో కూడిన చిన్న పొలాలు ✓

**Q4** General Awareness

2024 – 25లో, ఇప్పటికే ఉన్న జాతీయ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యలో సైబర్ భద్రత మరియు డిజిటల్ శ్రేయస్సును ఏకీకృతం చేయడాన్ని విద్యా మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. సైబర్ భద్రతతో సహా సమస్యలపై వారానికొకసారి నిర్మాణాత్మక సెషన్లను నిర్వహించడానికి ఆరోగ్య మరియు వెల్‌నెస్ అంబాసిడర్లుగా ప్రతి పాఠశాలకు శిక్షణ పొందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఏ కార్యక్రమం కింద ఉన్నారు?

A. సురక్షిత ఆన్‌లైన్ అభ్యాసంపై NCERT హ్యాండ్‌బుక్
B. CBSE సైబర్ సేఫ్టీ హ్యాండ్‌బుక్
C. డిజిటల్ ఎడ్యుకేషన్ కోసం PRAGYATA మార్గదర్శకాలు
D. స్కూల్ హెల్త్ & వెల్‌నెస్ ప్రోగ్రామ్ (SHWP) ✓

**Q5** General Awareness

భారతదేశంలో ఇనుము మరియు ఉక్కు తయారీకి ఈ క్రింది ముడి పదార్థాల జతలలో ఏది అత్యంత అవసరం?

A. రాగి ధాతువు మరియు జిప్సం
B. బాక్సైట్ మరియు జిప్సం
C. ఇనుప ధాతువు మరియు మాంగనీస్
D. ఇనుప ధాతువు మరియు బొగ్గు ✓

**Q6** General Awareness

భారత రాజకీయాల్లో అతివాదం బలపడటానికి ఏ సంఘటన తక్షణ ప్రేరణను అందించింది?

A. మోర్లే – మింటో సంస్కరణలు
B. మొదటి ప్రపంచ యుద్ధం
C. ఇల్బర్ట్ బిల్ వివాదం
D. బెంగాల్ విభజన ✓

**Q7** General Awareness

క్రింది వాటిలో, UPSC ఛైర్మన్ లేదా సభ్యుడిని తొలగించడానికి ఒక కారణం **కానిది** ఏది?

A. మానసిక లేదా శారీరక బలహీనత
B. విదేశీ అవార్డును స్వీకరించడం ✓
C. దివాలా
D. అధికారిక విధులకు వెలుపల వేతనంతో కూడిన ఉద్యోగం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play
generated by rank.qmaths.in

**Q8** General Awareness

షేర్ షా సూరి కాలంలో అభివృద్ధి చేయబడిన రహదారి వ్యవస్థ(రోడ్డు నెట్వర్క్) యొక్క పరిపాలనా ప్రాముఖ్యతను క్రింది వాటిలో ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

A. కోస్ మినార్లు దూత(couriers)లకు ఆశ్రయం కల్పించి, రెవెన్యూ కార్యాలయాలుగా పనిచేశాయి

B. సరాయిలు(Sarais) వసతి కల్పించి, డాక్ చౌకీలు(పోస్టల్ స్టేషన్లు)గా పనిచేశాయి ✓

C. సరాయిలు పన్నులు వసూలు చేసి, సైనిక కంటోన్మెంట్లుగా పనిచేశాయి

D. డాక్ చౌకీలు ధాన్యాన్ని నిల్వ చేసి, మార్కెట్ కేంద్రాలుగా పనిచేశాయి

**Q9** General Awareness

భారతదేశంలో మున్సిపాలిటీలకు రాజ్యాంగ హోదాను కల్పించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

A. 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ✓

B. 61వ రాజ్యాంగ సవరణ చట్టం, 1989

C. 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002

D. 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992

**Q10** General Awareness

ప్రధానంగా వృద్ధులు మరియు ఉన్నత వర్గీయులు(ఉదాత్తులు)తో కూడిన వైదిక సభ ఏది?

A. సభ(Sabha) ✓

B. విదాత(Vidatha)

C. సమితి(Samiti)

D. గణ(Gana)

**Q11** General Awareness

లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు ఓటు హక్కు వయస్సును ఏ రాజ్యాంగ సవరణ తగ్గించింది?

A. 61వ రాజ్యాంగ సవరణ చట్టం ✓

B. 52వ రాజ్యాంగ సవరణ చట్టం

C. 74వ రాజ్యాంగ సవరణ చట్టం

D. 44వ రాజ్యాంగ సవరణ చట్టం

**Q12** General Awareness

ICC ఛాంపియన్స్ ట్రోఫీ ఏ సైక్లికల్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతుంది?

A. ప్రతి 6 సంవత్సరాలకు

B. ప్రతి 2 సంవత్సరాలకు

C. ప్రతి 5 సంవత్సరాలకు

D. ప్రతి 4 సంవత్సరాలకు ✓

**Q13** General Awareness

భారతదేశ జాతీయ బహుమితీయ పేదరిక సూచిక (MPI) కోసం ఆల్కైర్-ఫోస్టర్ మెథడాలజీ యొక్క ద్వంద్వ-కటాఫ్ విధానం ఎందుకు ఎంపిక చేయబడింది?

A. ఇది అన్ని సూచికల కోసం ఒకే ఉమ్మడి నష్ట పరిమితిని ఉపయోగిస్తుంది

B. ఇది ప్రపంచ తులనాత్మకతను భారతదేశ అభివృద్ధి ప్రాధాన్యతలతో మిళితం చేస్తుంది ✓

C. ఇది బహుమితీయ పేదరికం యొక్క గ్రామీణ మితులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తుంది

D. ఇది ఆదాయ ఆధారిత గృహ నష్టం మాత్రమే కొలుస్తుంది

**Q14** General Awareness

సింధు లోయ నాగరికత యొక్క ప్రణాళికాబద్ధమైన పట్టణ అమరికను కింది వాటిలో ఏ లక్షణం ఉత్తమంగా వివరిస్తుంది?

A. క్రమరహితంగా మెలికలు తిరిగిన మార్గాల వెంబడి ఇళ్ళు నిర్మించబడడం

B. వృత్తాకార కేంద్రాల చుట్టూ జనవాసాలు అమర్చబడి ఉండడం

C. పెద్ద పెద్ద దేవాలయ సముదాయాల చుట్టూ భవనాలు కేంద్రీకృతమై ఉండడం

D. వీధులు లంబ కోణంలో ఖండించుకోవడం ✓

**Q15** General Awareness

ఒక సంస్థ ఒకే కార్యాలయ భవనంలోని కంప్యూటర్లను, ప్రైవేట్‌గా నిర్వహించబడే నెట్‌వర్క్ ద్వారా ఫైళ్లు, ప్రింటర్లు మరియు ఇతర రిసోర్స్ లను పంచుకోవడానికి కనెక్ట్ చేస్తుంది. ఈ సెటప్‌కి ఏ రకమైన నెట్‌వర్క్ అత్యంత అనువైనది?

A. మెట్రోపాలిటన్ ఏరియా నెట్‌వర్క్ (MAN)

B. వైడ్ ఏరియా నెట్‌వర్క్ (WAN)

C. లోకల్ ఏరియా నెట్‌వర్క్ (LAN) ✓

D. పర్సనల్ ఏరియా నెట్‌వర్క్ (PAN)

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q16** General Awareness

2026లో ప్రభుత్వం ప్రారంభించిన 'సమగ్ర శిశు బాల స్వాస్థ్య కార్యక్రమం' (SSBSK) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?

- **A.** పుట్టినప్పటి నుండి 36 నెలల వయస్సు వరకు సమగ్ర శిశు ఆరోగ్య సంరక్షణను అందించడం ✓
- **B.** పిల్లలకు ఉచిత విద్యను అందించడం
- **C.** మాతా ఆరోగ్య రాయితీలను అందించడం
- **D.** కౌమారదశలో ఉన్నవారికి పోషకాహారాన్ని అందించడం

**Q17** General Awareness

2025 నవంబర్‌లో నూతన లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చినప్పుడు మహిళల భద్రతకు సంబంధించిన ఏ ముఖ్యమైన మార్పు తీసుకువచ్చింది?

- **A.** మహిళలు ముందుగా పదవీ విరమణ చేయాల్సిన అవసరం
- **B.** పారిశ్రామిక ఉపాధి నుండి నిషేధించబడిన మహిళలు
- **C.** రక్షణలతో కూడిన నైట్-షిఫ్ట్ అనుమతి ✓
- **D.** మహిళలకు ప్రసూతి ప్రయోజనాల నుండి మినహాయింపు

**Q18** General Awareness

ప్రాథమికంగా వాణిజ్య ఆధిపత్యంపై, ముఖ్యంగా మసాలా దినుసుల వ్యాపారంపై దృష్టి కేంద్రీకరించి, మలబార్ ప్రాంతంలో అత్యంత ముఖ్యమైన ఉనికిని కలిగి ఉన్న ఐరోపా వ్యాపార సంస్థ ఏది?

- **A.** డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ ✓
- **B.** ఫ్రెంచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ
- **C.** డ్యానిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ
- **D.** ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ

**Q19** General Awareness

గృహ విద్యుత్ పరికరాలను శ్రేణిలో కాకుండా సమాంతరంగా ఎందుకు కలుపుతారో కింది వాటిలో ఏ ప్రకటన ఉత్తమంగా వివరిస్తుంది?

- **A.** ప్రతి పరికరం పూర్తి సరఫరా వోల్టేజ్‌ను పొంది, దేనికదే స్వతంత్రంగా పనిచేస్తుంది. ✓
- **B.** సమాంతర వలయాలు సరఫరా వోల్టేజ్‌ను తగ్గిస్తాయి.
- **C.** విద్యుత్ ప్రవాహం ఒకే సమయంలో కేవలం ఒక పరికరం ద్వారా మాత్రమే ప్రవహిస్తుంది.
- **D.** సమాంతర వలయాలు ప్రతి పరికరం యొక్క రెసిస్టెన్స్(నిరోధకత)ను పెంచుతాయి.

**Q20** General Awareness

భారతదేశంలోని పశ్చిమ తీర మైదానాలు విస్తృతమైన డెల్టాలకు బదులుగా అనేక ముఖద్వారాలను కలిగి ఉండటానికి గల కారణాన్ని ఈ క్రింది వాటిలో ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

- **A.** నదులు విశాలమైన వరద మైదానాల గుండా ప్రవహించడం వల్ల
- **B.** నదులు సమృద్ధిగా అవక్షేప నిక్షేపాలను మోసుకొని రావడం వల్ల
- **C.** నదులు తక్కువ పొడవు కలిగి, నిటారైన వాలుతో వేగంగా ప్రవహించడం వల్ల ✓
- **D.** నదులు ఎక్కువ పొడవు కలిగి, నెమ్మదిగా మరియు వంకరలు తిరిగి ప్రవహించడం వల్ల

**Q21** General Awareness

జార్ఖండ్‌లోని సింగ్‌భూమ్ జిల్లాలోని గ్వా (Gua) మరియు నోవాముండి(Noamundi)లో ప్రధానంగా ఏ ఖనిజాన్ని తవ్వి తీస్తారు?

- **A.** హెమటైట్ ఇనుప ధాతువు ✓
- **B.** మాంగనీస్ ధాతువు
- **C.** మైకా ధాతువు
- **D.** బాక్సైట్ ధాతువు

**Q22** General Awareness

కేంద్ర-రాష్ట్ర సంబంధాలకు సంబంధించిన అంశాలను పరిశీలించడానికి 1983 లో కేంద్ర ప్రభుత్వంచే నియమించబడి, గవర్నర్ల నియామకం ఖచ్చితంగా నిష్పక్షపాతంగా ఉండాలని సిఫార్సు చేసిన కమిషన్ ఈ క్రింది వాటిలో ఏది?

- **A.** రాజమన్నార్ కమిషన్
- **B.** కొఠారి కమిషన్
- **C.** మండల్ కమిషన్
- **D.** సర్కారియా కమిషన్ ✓

**Q23** General Awareness

హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ కలిసి నీటిని ఏర్పరుస్తాయి. నీటిలో హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ ఎల్లప్పుడూ ద్రవ్యరాశి పరంగా ఒక స్థిర నిష్పత్తిలో ఉంటాయని ఏ నియమం చెబుతుంది?

- **A.** అవగాడ్రో నియమం
- **B.** బాయిల్ నియమం
- **C.** స్థిరానుపాత నియమం ✓
- **D.** బహుళానుపాత నియమం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q24** General Awareness

వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ ఈవెంట్ విజేతకు ఏ ట్రోఫీ ప్రదానం చేయబడుతుంది?

A. డేవిస్ కప్(Davis Cup)

B. రైడర్ కప్(Ryder Cup)

C. యాషెస్ ట్రోఫీ(Ashes Trophy)

D. వీనస్ రోజ్‌వాటర్ డిష్(Venus Rosewater Dish) ✓

**Q25** General Awareness

1855–56లో సిద్ధూ మరియు కన్హు ఏ గిరిజన తిరుగుబాటుకు నాయకత్వం వహించారు?

A. రామోసి తిరుగుబాటు

B. కోల్ తిరుగుబాటు

C. భిల్ తిరుగుబాటు

D. సంతాల్ తిరుగుబాటు ✓

**Q26** General Awareness

భారతదేశంలో ఒక అగ్ర భక్షకాన్ని(apex predator) రక్షించడానికి 1973లో ఈ క్రింది వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలలో ఏది ప్రారంభించబడింది?

A. ప్రాజెక్ట్ టైగర్ ✓

B. ప్రాజెక్ట్ ఎలిఫెంట్

C. ప్రాజెక్ట్ స్నో లెపర్డ్

D. ప్రాజెక్ట్ క్రొకడైల్

**Q27** General Awareness

షెడ్యూల్డ్ తెగల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఒక వ్యూహంగా రూపొందించబడిన గిరిజన ఉప ప్రణాళిక (TSP) ప్రధానంగా ఈ క్రింది వాటిలో ఏ లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తుంది?

A. పారిశ్రామిక వృద్ధిని మెరుగుపరచడం మరియు నోటిఫైడ్ గిరిజన ప్రాంతాలలో రవాణా మౌలిక సదుపాయాలను విస్తరించడం

B. సమగ్ర అభివృద్ధి ద్వారా షెడ్యూల్డ్ తెగల మరియు మిగిలిన జనాభా మధ్య అభివృద్ధి వ్యత్యాసాన్ని తగ్గించడం ✓

C. గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం మరియు వాణిజ్య కార్యకలాపాలను పెంచడం

D. గుర్తించబడిన గిరిజన నివాస ప్రాంతాలలో పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు పురపాలక సేవలను విస్తరించడం మరియు గిరిజన ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలను పెంచడం

**Q28** General Awareness

చదరంగం బోర్డులోని ఎనిమిది నిలువు గడుల వరుసలను(upright columns) 'ఫైల్స్(files)' అని, అలాగే ఎనిమిది అడ్డు గడుల వరుసలను(lateral rows) ________ అని పిలుస్తారు.

A. ర్యాంక్స్(Ranks) ✓

B. కాస్లింగ్స్(Castlings)

C. డయాగోనల్స్(Diagonals)

D. క్లాక్స్(Clocks)

**Q29** General Awareness

సంగం సాహిత్యంలో, కింది వాటిలో ఏ ఇతివృత్తం ప్రధానంగా 'పురమ్' (Puram) భావనతో ముడిపడి ఉంది?

A. ప్రేమ మరియు వ్యక్తిగత భావోద్వేగాలు

B. మతపరమైన ఆచారాలు మరియు యజ్ఞయాగాదులు

C. వాణిజ్యం మరియు వ్యాపారం

D. యుద్ధం, వీరత్వం మరియు ప్రజా జీవితం ✓

**Q30** General Awareness

ఒకే నేరానికి ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువసార్లు శిక్ష పడకుండా రక్షించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ఏది?

A. ఆర్టికల్ 21

B. ఆర్టికల్ 19

C. ఆర్టికల్ 18

D. ఆర్టికల్ 20 ✓

**Q31** General Awareness

పౌరసత్వ చట్టం 1955 ప్రకారం, ఒక వ్యక్తి యొక్క భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేసే లేదా తొలగించే అధికారం ఎవరికి కలదు?

A. భారత సుప్రీంకోర్టు

B. పార్లమెంటు

C. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (కేంద్ర ప్రభుత్వం) ✓

D. భారత రాష్ట్రపతి మరియు మంత్రి మండలి

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q32** General Awareness

కోసి నది హిమాలయాలలో జన్మించే జీవ(నిత్యం పారే)నది అయినప్పటికీ, బీహార్ మైదానాలలో తరచుగా తన ప్రవాహ మార్గాన్ని మార్చుకోవడానికి గల కారణాన్ని ఈ క్రింది వాటిలో ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

A. ఇది భారీ మొత్తంలో అవక్షేపాలను నిక్షేపించి, దాని ప్రవాహ మార్గాన్ని అడ్డుకోవడం వల్ల ✅

B. ఇది పశ్చిమ కనుమల ప్రాంతం నుండి ఉద్భవించడం వల్ల

C. దీని పరీవాహక(బేసిన్) ప్రాంతంలో పరిమిత వర్షపాతం కురవడం వల్ల

D. ఇది గట్టి(కఠిన) రాళ్ల గుండా ప్రవహించి, క్రమక్షయం తగ్గించడం వల్ల

**Q33** General Awareness

ప్రాచీన భారతీయ వాస్తుశిల్పంలో హరప్పా నగరాల ప్రణాళికను ఉత్తమంగా వర్ణించే లక్షణం ఏది?

A. మంచి మురుగునీటి పారుదల వ్యవస్థతో కూడిన గ్రిడ్ లాంటి స్ట్రీట్ లేఅవుట్ ✅

B. పూజల కోసం స్మారక చిహ్నమైన రాతి గుహలు

C. విస్తృతమైన శిల్పాలతో కూడిన పెద్ద ఆలయ సముదాయాలు

D. మతపరమైన సమావేశాల కోసం గుమ్మటాలతో కూడిన స్థూపాలు

**Q34** General Awareness

2026లో, ఆంటోనియో గుటెరస్ తర్వాత 10వ సెక్రటరీ-జనరల్‌ను ఎంపిక చేసే ప్రక్రియను ఏ అంతర్జాతీయ సంస్థ ప్రారంభించింది?

A. కామన్వెల్త్ సెక్రటేరియట్

B. ప్రపంచ ఆర్థిక వేదిక

C. ఐక్యరాజ్యసమితి ✅

D. అంతర్జాతీయ న్యాయస్థానం

**Q35** General Awareness

కంప్యూటర్లలో ఉపయోగించే క్యారెక్టర్ ఎన్‌కోడింగ్ ప్రమాణాన్ని ఏ సంక్షిప్త రూపం సూచిస్తుంది?

A. LAN

B. ASCII ✅

C. RAM

D. CD

**Q36** General Awareness

రైల్వే మౌలిక సదుపాయాలలో చీనాబ్(Chenab) వంతెన ఏ విధంగా ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పింది?

A. పర్వత లోయ అంతటా నిర్మించిన అతి పొడవైన రైల్వే వంతెనగా నిలవడం ద్వారా

B. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్క్ వంతెనగా నిలవడం ద్వారా ✅

C. ప్రపంచంలోనే అతి పొడవైన స్టీల్ స్పాన్ కలిగిన రైల్వే ఆర్క్ వంతెనగా నిలవడం ద్వారా

D. ఆసియాలోనే అత్యంత పొడవైన రైల్వే ఆర్క్ వంతెనగా నిలవడం ద్వారా

**Q37** General Awareness

భారతదేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడానికి ఏ కొత్త సంస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర బడ్జెట్ 2026 – 27 ప్రతిపాదించింది?

A. AIIMS-2

B. నీతి ఆయోగ్ ఆరోగ్య కేంద్రం

C. NIMHANS-2 ✅

D. నేషనల్ ట్రామా ఇన్‌స్టిట్యూట్

**Q38** General Awareness

కింది వాటిలో 2015 లో ప్రారంభించబడిన 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – అర్బన్' (PMAY-U) యొక్క ప్రధాన లక్ష్యం ఏది?

A. అర్హులైన పట్టణ కుటుంబాలకు అవసరమైన సదుపాయాలతో కూడిన నివాస స్థలాలను సమకూర్చడం

B. అర్హులైన పట్టణ కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయాన్ని కల్పించడం

C. అర్హులైన పట్టణ కుటుంబాలకు పక్కా ఇళ్లను సమకూర్చడం ✅

D. అర్హులైన పట్టణ కుటుంబాలకు అందుబాటు ధరలో అద్దె ఇళ్లను సమకూర్చడం

**Q39** General Awareness

Ctrl + C ఉపయోగించి స్ప్రెడ్‌షీట్ సెల్‌ను కాపీ చేసి, Ctrl + V ఉపయోగించి దాన్ని మల్టిపుల్ లొకేషన్లలో పేస్ట్ చేసిన తర్వాత, కింది వాటిలో ఏ ప్రకటన ఫలితాన్ని ఉత్తమంగా వివరిస్తుంది?

A. ప్రతి డెస్టినేషన్ సెల్ ఒరిజినల్ కంటెంట్ యొక్క ఒకేలాంటి(ఆదేలాంటి) కాపీని పొందుతుంది ✅

B. ప్రతి సక్సెస్‌ఫుల్ పేస్ట్ ఆపరేషన్ తర్వాత ఒరిజినల్ సెల్ క్లియర్ చేయబడుతుంది

C. పేస్ట్ చేయబడిన ప్రతి వ్యాల్యూ ఆటోమేటిక్గా ఫార్ములా రిఫరెన్స్‌గా మార్చబడుతుంది

D. అన్ని డెస్టినేషన్ సెల్‌లు ఒరిజినల్ కంటెంట్‌కు డైనమిక్‌గా లింక్ చేయబడి ఉంటాయి

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q40** General Awareness

జూన్ 2026లో, DRDO 'NASM-MR' యొక్క తొలి ప్రయోగ పరీక్షను నిర్వహించింది. ఈ క్షిపణి ఏ ప్రయోజనం కోసం రూపొందించబడింది?

A. స్వల్ప పరిధిలో ఉపరితలం నుండి గాలిలోకి అడ్డగింపు (సర్ఫేస్-టు-ఎయిర్ ఇంటర్సెప్షన్ ఎట్ షార్ట్ రేంజ్)

B. ట్యాంక్ విధ్వంసక గైడెడ్ దాడి (యాంటీ-ట్యాంక్ గైడెడ్ స్ట్రైక్)

C. మధ్యస్థ పరిధిలో నౌకా విధ్వంసక నౌకా దాడి (నావల్ యాంటీ-షిప్ స్ట్రైక్ ఎట్ మీడియం రేంజ్) ✓

D. మధ్యస్థ పరిధిలో ట్యాంక్ విధ్వంసక గైడెడ్ దాడి (యాంటీ ట్యాంక్ గైడెడ్ స్ట్రైక్ ఎట్ మీడియమ్ రేంజ్)

**Q41** General Awareness

2026లో జరిగిన 'ఎక్సర్‌సైజ్ ధర్మ గార్డియన్' యొక్క 7వ ఎడిషన్‌లో ఏ రెండు దేశాలు పాల్గొన్నాయి?

A. భారతదేశం మరియు జపాన్ ✓

B. భారతదేశం మరియు ఫ్రాన్స్

C. జపాన్ మరియు ఆస్ట్రేలియా

D. భారతదేశం మరియు ఆస్ట్రేలియా

**Q42** General Awareness

ఒక రోగిలో కిడ్నీ ఫిల్టరింగ్ యూనిట్ల పనితీరు దెబ్బతిన్నట్లు గుర్తించబడింది. దీని వల్ల ఏ శారీరక ప్రక్రియ అత్యంత నేరుగా ప్రభావితమవుతుంది?

A. ఎర్ర రక్త కణాల ద్వారా ఆక్సిజన్ రవాణా

B. చెమట ఉత్పత్తి ద్వారా శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడం

C. వ్యాయామం చేసే సమయంలో శ్వాసక్రియ రేటును నియంత్రించడం

D. రక్తం నుండి నైట్రోజన్ సంబంధిత వ్యర్థాలను తొలగించడం ✓

**Q43** General Awareness

న్యూఢిల్లీలో జరగనున్న 'డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ (DNPA) కాంక్లేవ్ 2026' యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?

A. ప్రింట్ బుక్ పబ్లిషింగ్ పరిశ్రమ నవీకరణలపై దృష్టి పెట్టడం(Focusing on print book publishing industry updates)

B. కొత్త రాష్ట్ర ప్రభుత్వ మీడియా విధానాన్ని ప్రకటించడం(Announcing new state government media policy)

C. చర్చ మరియు సహకారం కోసం డిజిటల్ వార్తా సంస్థలను ఒకచోట చేర్చడం(Bringing together digital news organizations for discussion and collaboration) ✓

D. క్రీడా ప్రసార హక్కుల చర్చలను ప్రోత్సహించడం(Promoting sports broadcasting rights negotiations)

**Q44** General Awareness

సమాచార హక్కు చట్టం, 2005లోని మినహాయింపులకు సంబంధించి ఏ చట్టం గురించి తరచుగా చర్చ జరుగుతుంది?

A. అధికారిక రహస్యముల చట్టం, 1923 ✓

B. భారత సాక్ష్య చట్టం, 1872

C. పోటీ చట్టం, 2002

D. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951

**Q45** General Awareness

రక్షణ, రైల్వేలు మరియు ఆదాయపు పన్ను వంటి అంశాలు భారత రాజ్యాంగంలోని ఏ జాబితా కింద ఉంచబడ్డాయి?

A. ఉమ్మడి జాబితా

B. అవశేష జాబితా

C. కేంద్ర జాబితా ✓

D. రాష్ట్ర జాబితా

**Q46** General Awareness

వంట చేసేటప్పుడు బేకింగ్ సోడా నిమ్మరసం లేదా వెనిగర్‌తో చర్య జరిపినప్పుడు ఏ వాయువు విడుదలవుతుంది?

A. నైట్రోజన్

B. హైడ్రోజన్

C. కార్బన్ డయాక్సైడ్ ✓

D. ఆక్సిజన్

**Q47** General Awareness

2026 ఫిబ్రవరి 27న, నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (NSO) GDP అంచనాల యొక్క కొత్త శ్రేణిని విడుదల చేసింది; ఇందులో బేస్ సంవత్సరాన్ని 2011-12 నుండి ఏ కొత్త బేస్ సంవత్సరానికి మార్చారు?

A. 2018-19

B. 2022-23 ✓

C. 2020-21

D. 2015-16

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q48** General Awareness

ఢిల్లీ (రైట్ ఆఫ్ సిటిజన్ టు టైమ్-బౌండ్ అండ్ ఈజ్ ఆఫ్ డెలివరీ ఆఫ్ సర్వీసెస్) బిల్లు, 2026 ఏ మునుపటి చట్టాన్ని భర్తీ చేయనున్నది?

A. ఢిల్లీ రైట్ ఆఫ్ సిటిజన్ టు టైం బౌండ్ డెలివరీ ఆఫ్ సర్వీసెస్ యాక్ట్, 2019

B. ఢిల్లీ రైట్ ఆఫ్ సిటిజన్ టు టైమ్ బౌండ్ డెలివరీ ఆఫ్ సర్వీసెస్ యాక్ట్, 2006

C. ఢిల్లీ రైట్ ఆఫ్ సిటిజన్ టు టైమ్ బౌండ్ డెలివరీ ఆఫ్ సర్వీసెస్ యాక్ట్, 2001

D. ఢిల్లీ రైట్ ఆఫ్ సిటిజన్ టు టైం బౌండ్ డెలివరీ ఆఫ్ సర్వీసెస్ యాక్ట్, 2011 ✓

**Q49** General Awareness

రాజ్యాంగ సవరణలకు సంబంధించి "ప్రాథమిక నిర్మాణ సిద్ధాంతం(Basic Structure Doctrine)"ను ఏ చారిత్రక కేసులో సుప్రీంకోర్టు ప్రతిపాదించింది?

A. ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్ నారాయణ్

B. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం ✓

C. గోలక్‌నాథ్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం

D. మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

**Q50** General Awareness

2026 ఏప్రిల్ 8–23 మధ్య జరిగిన UNESCO కార్యనిర్వాహక మండలి 224వ సమావేశం జరిగిన ప్రదేశం :

A. బ్రస్సెల్స్, బెల్జియం

B. రోమ్, ఇటలీ

C. పారిస్, ఫ్రాన్స్ ✓

D. మాడ్రిడ్, స్పెయిన్

## Mathematics

35 Questions • Answer Key

**Q51** Mathematics

23 cm భూమి(బేస్) పొడవు మరియు 12 cm అనుబంధ(కరెస్పాండింగ్) ఎత్తు కలిగిన త్రిభుజం వైశాల్యానికి రెట్టింపు వైశాల్యం కలిగిన చతురస్రం యొక్క వైశాల్యాన్ని కనుగొనండి.

A. 218 $cm^2$

B. 256 $cm^2$

C. 276 $cm^2$ ✓

D. 204 $cm^2$

**Q52** Mathematics

ఒక నీటి తొట్టి దీర్ఘఘన(క్యూబాయిడల్) ఆకారంలో ఉంది మరియు దాని పొడవు 15 m మరియు వెడల్పు 12 m. ఆ తొట్టి యొక్క అడుగు భాగం మరియు పైకప్పుల వైశాల్యాల మొత్తం అనేది ఆ తొట్టి యొక్క నాలుగు గోడల వైశాల్యానికి సమానం. ఈ తొట్టిలో ఎన్ని లీటర్ల వర్షపు నీటిని సేకరించవచ్చు?

A. $1200 \times 10^2$ లీటర్లు

B. $1200 \times 10^3$ లీటర్లు ✓

C. $1000 \times 10^2$ లీటర్లు

D. 1200 లీటర్లు

**Q53** Mathematics

ఒక విద్యార్థి మార్కులు 59కి బదులుగా పొరపాటున 68గా నమోదు చేయబడ్డాయి. దీని కారణంగా, తరగతి సగటు మార్కులు 1.8 పెరిగాయి. ఆ తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఎంత?

A. 4

B. 7

C. 6

D. 5 ✓

**Q54** Mathematics

AB మరియు CD రేఖలు సమాంతరంగా ఉన్నాయి; XY అనే తిర్యగ్రేఖకు ఎడమ వైపున A మరియు C బిందువులు, కుడి వైపున B మరియు D బిందువులు ఉన్నాయి. ఈ తిర్యగ్రేఖ ABని M వద్ద మరియు CDని N వద్ద ఖండిస్తుంది; ఇక్కడ X, M, N మరియు Y అనే బిందువులు ఆ క్రమంలో సహరేఖీయాలు. ఒకవేళ $\angle XMA = 125°$ అయితే, $\angle CNY$ కొలత ఎంత?

A. 50°

B. 52°

C. 58°

D. 55° ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q55** Mathematics

A, B మరియు C కలిసి ఒక పనిని 37 రోజుల్లో పూర్తి చేయగలరు. B మరియు C కలిసి అదే పనిని 74 రోజుల్లో పూర్తి చేయగలరు. A కంటే B అనువ్యక్తి 50% ఎక్కువ సామర్థ్యం కలవారు. A, B మరియు C కలిసి 28 రోజులు పనిచేశారు. మిగిలిన పనిని B ఒక్కరే పూర్తి చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది?

- A. 14 రోజులు
- B. 12 రోజులు ✓
- C. 9 రోజులు
- D. 13 రోజులు

**Q56** Mathematics

ఒక దుకాణదారుడు ఒకే రకమైన 20 వస్తువులను ₹400 లకు కొనుగోలు చేశాడు. అన్ని వస్తువులకూ అమ్మకపు ధర ఒకేలా ఉండి, 25% లాభం పొందడానికి అతను ₹400 లకు ఎన్ని వస్తువులను అమ్మాలి?

- A. 20
- B. 18
- C. 15
- D. 16 ✓

**Q57** Mathematics

విలువ కట్టండి: (−37) + (−56) ÷ (−3) × 3

- A. 15
- B. 21
- C. 17
- D. 19 ✓

**Q58** Mathematics

2025 m వృత్తాకార పరుగు పందెంలో, కుశాల్ మరియు యామిని ఒకే స్థానం నుండి, ఒకే సమయంలో వరుసగా 33 km/h మరియు 36 km/h వేగంతో పరుగు ప్రారంభిస్తారు. వారు ఒకే దిశలో పరుగెడుతున్నప్పుడు, ట్రాక్‌పై మొదటిసారి ఎంత సమయం తర్వాత మళ్లీ కలుస్తారు?

- A. 2438 సెకన్లు
- B. 2426 సెకన్లు
- C. 2434 సెకన్లు
- D. 2430 సెకన్లు ✓

**Q59** Mathematics

ఒక దత్తాంశం యొక్క సగటు 41 మరియు దాని మధ్యగతం 50. (అనుభావిక సంబంధాన్ని ఉపయోగించి) ఆ దత్తాంశం యొక్క బాహుళకం ఎంత?

- A. 150
- B. 91
- C. 68 ✓
- D. 156

**Q60** Mathematics

ఒక స్టేషనరీ దుకాణం నోట్‌బుక్‌లు మరియు పెన్నులను విక్రయిస్తుంది. 5 నోట్‌బుక్‌లు మరియు 3 పెన్నుల ధర ₹146 కాగా, 7 నోట్‌బుక్‌లు మరియు 2 పెన్నుల ధర ₹178 అని అనుకుందాం. ఒక విద్యార్థి 4 నోట్‌బుక్‌లు మరియు 6 పెన్నులు కొనుగోలు చేస్తే, విద్యార్థి ఎంత చెల్లించాలి?

- A. ₹160 ✓
- B. ₹176
- C. ₹168
- D. ₹154

**Q61** Mathematics

7.065 $m^3$ ఘనపరిమాణం కలిగిన అర్ధగోళాకారపు గిన్నె యొక్క సంపూర్ణతల వైశాల్యాన్ని కనుగొనండి (π = 3.14 గా తీసుకోండి).

- A. 21.195 $m^2$ ✓
- B. 18.125 $m^2$
- C. 35.125 $m^2$
- D. 28.365 $m^2$

**Q62** Mathematics

మూడు సంఖ్యల సగటు 15గా ఉండి, ఆ సంఖ్యలలో రెండు 10 మరియు 20 అయితే, మూడవ సంఖ్య ఎంత?

- A. 25
- B. 15 ✓
- C. 20
- D. 10

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q63** Mathematics

ఒక ప్రదేశం నుండి 1.45 km దూరంలో తుపాకీని కాల్చగా, ఆ ధ్వని 5 సెకన్ల తర్వాత వినిపించినచో, ధ్వని ప్రయాణించే వేగం ఎంత? (m/s లో)

A. 240 m/s

B. 290 m/s ✓

C. 300 m/s

D. 145 m/s

**Q64** Mathematics

A మరియు B కలిసి ఒక పనిని 24 రోజుల్లో పూర్తి చేస్తారు. A ఒక్కడే ఆ పనిని 60 రోజుల్లో పూర్తి చేయగలిగితే, B ఒక్కడే అదే పనిలో నాలుగింట ఒక వంతు పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలడు?

A. 9

B. 10 ✓

C. 8

D. 12

**Q65** Mathematics

ఒక దుకాణదారుడు తన వస్తువులను 5% నష్టానికి విక్రయిస్తున్నట్లు ప్రకటించాడు, కానీ తప్పుడు తుకాన్ని ఉపయోగించి, 40% లాభం పొందుతాడు. అతను 1 kg కోసం ఉపయోగించే వాస్తవ బరువు (ఒక దశాంశ స్థానానికి సవరించి) ఎంత?

A. 678.6 gm ✓

B. 682.8 gm

C. 680.9 gm

D. 675.3 gm

**Q66** Mathematics

ఒక దుకాణదారుడు, తన కొనుగోలు ధరపై 40% లాభం ఆశిస్తున్నాడు. ఒకవేళ ఒక వారంలో అతని అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹3,955 అయితే, అతని లాభం (₹లలో) ఎంత?

A. 1,130 ✓

B. 1,133

C. 1,129

D. 1,132

**Q67** Mathematics

విలువ కట్టండి: 11 − 12 ÷ 12 × 8

A. 4

B. 3 ✓

C. 2

D. 1

**Q68** Mathematics

A లో 25% అనేది B లో 40%కి సమానం మరియు B లో 30% అనేది C లో 45%కి సమానం అయితే, A:B:C విలువ:

A. 12:9:7

B. 24:14:9

C. 24:15:10 ✓

D. 8:5:3

**Q69** Mathematics

2 సంవత్సరాలలో కొంత బారు వడ్డీ రేటుతో ₹620 అనేది ₹910 అవుతుంది. ఇచ్చిన 2 సంవత్సరాలకు వడ్డీని (₹ లలో) కనుగొనండి.

A. 305

B. 300

C. 285

D. 290 ✓

**Q70** Mathematics

ఈ నిష్పత్తులను ఆరోహణ క్రమంలో అమర్చండి : 6:7, 11:12, 21:23, 31:35, 43:45.

A. 6:7, 11:12, 21:23, 31:35, 43:45

B. 6:7, 31:35, 11:12, 21:23, 43:45

C. 6:7, 31:35, 21:23, 11:12, 43:45 ✓

D. 6:7, 31:35, 11:12, 43:45, 21:23

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q71** Mathematics

క్రిష్ వద్ద ₹1,352 ఉన్నాయి; అతను ఆ మొత్తాన్ని తన ఇద్దరు కుమారులు వీర్ మరియు నితిన్‌లకు పంచుతాడు. వారిద్దరూ తమకు వచ్చిన మొత్తాలను వార్షిక చక్రవడ్డీ రేటు 8% చొప్పున పెట్టుబడి పెడతారు. 18 సంవత్సరాల తర్వాత వీర్ పొందిన మొత్తం మరియు 19 సంవత్సరాల తర్వాత నితిన్ పొందిన మొత్తం సమానమైతే, క్రిష్ నితిన్‌కు ఎంత డబ్బు (₹లలో) ఇచ్చాడు?

A. 702

B. 650 ✓

C. 500

D. 802

**Q72** Mathematics

24 మంది కార్మికులతో కూడిన ఒక బృందానికి, 15 రోజులలో పూర్తి చేసేలా ఒక పని కేటాయించబడింది. 1 రోజు పని చేసిన తర్వాత, 8 మంది కార్మికులు పని మానేసారు. కార్మికులందరికీ సమాన 'పని సామర్థ్యం' ఉందని భావించినట్లయితే, మిగిలిన పనిని పూర్తి చేయడానికి మిగితా కార్మికులకు ఇంకా ఎన్ని అదనపు రోజులు (ఆ రోజు నుండి మిగిలిన పని పూర్తి కావడానికి పట్టే మొత్తం రోజులు) అవసరమవుతాయి?

A. 18 రోజులు

B. 28 రోజులు

C. 21 రోజులు ✓

D. 25 రోజులు

**Q73** Mathematics

ఒక భాగహార లెక్కలో, భాజకం అనేది భాగఫలానికి 3 రెట్లు మరియు శేషానికి 8 రెట్లు ఉంటుంది. శేషం 12 అయితే, విభాజ్యం(డివిడెండ్) ఎంత?

A. 3072

B. 3084 ✓

C. 3048

D. 3066

**Q74** Mathematics

ఒక సైకిల్ తొక్కే వ్యక్తి, మొదటి 30 km ని 20 km/h తో, తదుపరి 50 km ని 25 km/h తో మరియు చివరి 20 km ని 10 km/h తో ప్రయాణిస్తాడు. మొత్తం 100 km ప్రయాణంలో ఆ వ్యక్తి 'సగటు వేగం' ఎంత (సమీప పూర్ణ సంఖ్యకు సవరించండి)?

A. 18 km/h ✓

B. 21 km/h

C. 19 km/h

D. 20 km/h

**Q75** Mathematics

A కి B కంటే రెండు రెట్లు మరియు B కి C కంటే మూడు రెట్లు ఎక్కువ లభించే విధంగా కొంతసొమ్మును A, B, C లకు పంచారు. ఒకవేళ మొత్తం ₹720 అయితే, C కి ఎంత లభిస్తుంది?

A. ₹72 ✓

B. ₹60

C. ₹84

D. ₹96

**Q76** Mathematics

ఒకవేళ 5 మంది కార్మికులు రోజుకు 8 గంటల చొప్పున 12 రోజులు పనిచేసి 2400 యూనిట్లను ఉత్పత్తి చేస్తే, ప్రతి కార్మికుని ఉత్పాదకత స్థిరంగా ఉంటుందని భావించినప్పుడు, 10 మంది కార్మికులు రోజుకు 8 గంటల చొప్పున 12 రోజులు పనిచేస్తే ఎన్ని యూనిట్లను ఉత్పత్తి చేస్తారు?

A. 3600 యూనిట్లు

B. 4800 యూనిట్లు ✓

C. 6000 యూనిట్లు

D. 2400 యూనిట్లు

**Q77** Mathematics

మోహన్ మరియు డేవిడ్ అనే ఇద్దరు స్నేహితుల నెలవారీ ఆదాయాల నిష్పత్తి వరుసగా 6 : 8 మరియు వారిలో ప్రతి ఒక్కరూ నెలకు ₹51,000 పొదుపు చేస్తారు. వారి నెలవారీ ఖర్చుల నిష్పత్తి 2 : 4 అయితే, మోహన్ నెలవారీ ఆదాయాన్ని (₹లలో) కనుగొనండి.

A. 1,07,100

B. 76,500 ✓

C. 77,500

D. 75,500

**Q78** Mathematics

3, 77 మరియు 33 అను సంఖ్యల క.సా.గు(LCM) ఎంత?

A. 242

B. 231 ✓

C. 462

D. 77

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q79** Mathematics

ఒక ల్యాప్‌టాప్ ధర ₹45,000గా ప్రకటించబడింది. ఒక దుకాణదారు ప్రకటిత ధరపై 25% తగ్గింపును అందిస్తాడు. తగ్గింపు తర్వాత, ల్యాప్‌టాప్ అమ్మకపు ధరపై అదనంగా 10% పన్నుతో అమ్మబడుతుంది. తగ్గింపు మరియు పన్ను తర్వాత ల్యాప్‌టాప్ తుది ధర ఎంత?

A. ₹34,650

B. ₹33,750

C. ₹37,125 ✓

D. ₹37,500

**Q80** Mathematics

ఒక సంఖ్యలో 7% అనేది, అదే సంఖ్యలో 9%లో ఎంత శాతం ఉంటుంది? (రెండు దశాంశ స్థానాలకు సవరించండి.)

A. 78.57%

B. 21.87%

C. 77.78% ✓

D. 43.75%

**Q81** Mathematics

54 cm × 44 cm × 30 cm కొలతలు కలిగిన ఒక సీసపు ఘన క్యూబాయిడ్(దీర్ఘఘనం) నుండి, 3 cm వ్యాసార్థం కలిగిన ఎన్ని గోళాకార సీసపు గోళీలను తయారు చేయవచ్చు?
($\pi = \frac{22}{7}$ గా తీసుకోండి)

A. 640

B. 630 ✓

C. 600

D. 620

**Q82** Mathematics

$5 \sin y + \cos y = \sqrt{13} \sin y$ అయితే, $\tan y$ యొక్క విలువను కనుగొనండి.

A. $\frac{-5 - \sqrt{13}}{22}$

B. $\frac{-5 - \sqrt{13}}{12}$ ✓

C. $\frac{-6 - \sqrt{13}}{12}$

D. $\frac{-5 - \sqrt{13}}{17}$

**Q83** Mathematics

$2^{0.5}$, $2^{1.5}$ మరియు $2^{2.5}$ ల చతుర్థ అనుపాతమును కనుగొనండి?

A. $2^{0.5}$

B. $2^{2}$

C. $2^{3.5}$ ✓

D. $2^{4}$

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q84** Mathematics

దత్తాంశ సమితి 4, 8, 6, 5, 3, 9ని పరిగణించి, విస్తృతి(వేరియన్స్)ని కనుగొనండి?

A. $\frac{151}{36}$

B. $\frac{161}{35}$

C. $\frac{151}{35}$

D. $\frac{161}{36}$ ✓

**Q85** Mathematics

సంఖ్య $5^8 \times 6^7 \times 11^4$ యొక్క మొత్తం ప్రధాన కారణాంకాల సంఖ్యను కనుగొనండి

A. 30

B. 26 ✓

C. 28

D. 22

## General Intelligence & Reasoning

35 Questions • Answer Key

**Q86** General Intelligence & Reasoning

ఈ క్రింది సంఖ్య, సంకేత శ్రేణిని పరిశీలించి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. (ఎడమ నుండి కుడికి మాత్రమే లెక్కించాలి. అన్ని సంఖ్యలు ఒకే అంకె గల సంఖ్యలు మాత్రమే).

(ఎడమ) ? / & @ 9 # @ % * / \ $ % * < & 5 5 2 > 3 (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక సంకేతం మరియు తక్షణమే తరువాత కూడా ఒక సంకేతం ఉండేటువంటి సంఖ్యలు శ్రేణిలో ఎన్ని ఉన్నాయి?

A. ఏదీ లేదు

B. ఒకటి ✓

C. రెండు

D. మూడు

**Q87** General Intelligence & Reasoning

ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహ జతల్లో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకే విధంగా ఉంటూ, తద్వారా ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర-సమూహ జత ఏది?
(గమనిక: భిన్నమైన పదాన్ని అచ్చులు, హల్లుల సంఖ్య ఆధారంగా గానీ, లేదా వాటి స్థానాల ఆధారంగా గానీ గుర్తించకూడదు.)

A. CA – BZ

B. GJ – FI

C. KD – HB ✓

D. JK – IJ

**Q88** General Intelligence & Reasoning

A × Y అంటే "A అనువ్యక్తి Y కి తల్లి".
A – Y అంటే "A అనువ్యక్తి Y కి కుమార్తె".
A $ Y అంటే "A అనువ్యక్తి Y కి తండ్రి".
A @ Y అంటే "A అనువ్యక్తి Y కి భర్త".

ఒకవేళ 'B @ Z – E $ Q' అయితే, Q కి B ఎవౌతారు?

A. కుమారుడి భార్య

B. సోదరికి భర్త ✓

C. తండ్రికి సోదరి

D. సోదరుడికి భార్య

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q89** General Intelligence & Reasoning

'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, ఈ క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

67 C 3 B 19 C (84 A 2) D 6 = ?

A. 154

B. 172

C. 160 ✓

D. 173

**Q90** General Intelligence & Reasoning

క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసి ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?

WOG 147, BKB 163, GGW 179, LCR 195, QYM 211, ?

A. VWG 225

B. UTF 227

C. WVG 225

D. VUH 227 ✓

**Q91** General Intelligence & Reasoning

క్రింద ఇవ్వబడిన రెండు జతలు అనుసరించే అదే నమూనాను అనుసరించే జతను ఎంచుకోండి. రెండు జతలూ ఒకే నమూనాను అనుసరిస్తాయి.
LIF : HEB
WUH : SQD

A. JLG : EGC

B. KOT : GKQ

C. HRP : DOL

D. TQV : PMR ✓

**Q92** General Intelligence & Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, ఇచ్చిన శ్రేణిలోని '?' స్థానంలో ఏమి వస్తుంది?

EKP GMR IOT KQV ?

A. MRY

B. MSY

C. MRX

D. MSX ✓

**Q93** General Intelligence & Reasoning

ఈ క్రింది అక్షరం మరియు సంకేత శ్రేణిని పరిశీలించి, క్రింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

(ఎడమ) M K * J & H ^ G % F $ D # S @ S ! Z + ? N (కుడి)

శ్రేణి నుండి అక్షరాలన్నింటినీ తొలగిస్తే, క్రింది వాటిలో కుడివైపు నుండి తొమ్మిదవది ఏది?

A. @

B. & ✓

C. #

D. %

**Q94** General Intelligence & Reasoning

ఈ ప్రశ్నలో, ఒక ప్రశ్నను అనుసరించి (I) మరియు (II) అనే రెండు ప్రకటనలు ఉంటాయి. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటనలలో అందించిన సమాచారం సరిపోతుందా లేదా అని మీరు నిర్ణయించాలి.

ప్రశ్న:
5 స్తంభాలైన F, I, S, C మరియు L లలో ఒక్కొక్కటి వేర్వేరు ఎత్తు కలిగి ఉంటే, ఏ స్తంభం చిన్నది?

ప్రకటనలు:
(I) S అనేది రెండు స్తంభాల కంటే మాత్రమే పొడవైనది. F అనేది S కంటే పొట్టిది మరియు I అనేది F కంటే పొట్టిది.
(II) C అనేది L కంటే పొడవైనది.

A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటనలు I మరియు II రెండింటిలోని సమాచారం కలిపి సరిపోతుంది (మరియు కేవలం ప్రకటన I లేదా ప్రకటన II మాత్రమే కాదు).

B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన I లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, అయితే ప్రకటన II లోని సమాచారం సరిపోదు. ✓

C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటనలు I మరియు II రెండింటిలోని సమాచారం కలిపి సరిపోదు

D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన II లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, అయితే ప్రకటన I లోని సమాచారం సరిపోదు.

Blackbook Vocabulary — Now in the App! ▸ Download Now on Google Play

**Q95** General Intelligence & Reasoning

A, B, C, D, E, F మరియు G అనేవారు ఒక వృత్తాకార బల్ల చుట్టూ కేంద్రాభిముఖంగా కూర్చుని ఉన్నారు. A కు ఎడమవైపున రెండవ స్థానంలో G కూర్చున్నాడు. F కు ఎడమవైపున మూడవ స్థానంలో A కూర్చున్నాడు. E కు తక్షణ కుడివైపున G కూర్చున్నాడు. D కు తక్షణ ఎడమవైపున B కూర్చున్నాడు. అయిన E పరంగా F యొక్క స్థానం ఏమిటి?

- A. తక్షణ ఎడమవైపు ✓
- B. తక్షణ కుడివైపు
- C. కుడివైపున రెండవ స్థానం
- D. ఎడమవైపున రెండవ స్థానం

**Q96** General Intelligence & Reasoning

'P' అంటే '×', 'Q' అంటే '÷', 'R' అంటే '−' మరియు 'S' అంటే '+' అయితే, ఈ క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

12 P 9 S (98 Q 7) P 3 R 25 = ?

- A. 133
- B. 142
- C. 198
- D. 125 ✓

**Q97** General Intelligence & Reasoning

క్రింద రెండు సంఖ్యా సమితులు ఇవ్వబడ్డాయి. ప్రతి సంఖ్యల సమితిలో, మొదటి సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో రెండవ సంఖ్యను పొందుతాము. అదేవిధంగా, రెండవ సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో మూడవ సంఖ్యను పొందుతాము మరియు మిగిలినవి ఈ విధంగానే ఉంటాయి. ఇచ్చిన ఐచ్ఛికాలలో ప్రశ్నలోని అదే పరిక్రియల సమితిని ఏది అనుసరిస్తుంది?
(గమనిక: సంఖ్యలను విడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై మాత్రమే పరిక్రియలను నిర్వహించాలి. ఉదా: 13కి కలపడం/13 నుంచి తీసివేయడం/13తో గుణించడం వంటి పరిక్రియలను 13పై చేయవచ్చు, కానీ 13 ని 1 మరియు 3 గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై ప్రక్రియలను నిర్వహించడం అనుమతించబడదు.)

3 – 9 – 27 – 32 ;
4 – 16 – 48 – 53

- A. 7 -49-98-145
- B. 5 -25-75-80 ✓
- C. 8-64-128-150
- D. 6-36-72-80

**Q98** General Intelligence & Reasoning

A, B, C, D, E, F మరియు G అనే ఏడు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడ్డాయి, కానీ అదే క్రమంలో ఉండాల్సిన అవసరం లేదు. G దిగువ నుండి మూడవ స్థానంలో ఉంచబడింది. G మరియు C మధ్య రెండు పెట్టెలు మాత్రమే ఉంచబడ్డాయి. B కి క్రింద F మాత్రమే ఉంచబడింది. Aకి తక్షణమే క్రింద E ఉంచబడింది. పై నుండి నాల్గవ స్థానంలో ఉన్న పెట్టె ఏది?

- A. F
- B. B
- C. E ✓
- D. A

**Q99** General Intelligence & Reasoning

ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట పద్ధతిలో VZNT అనునది UYMS కి సంబంధించినది. అదే విధంగా, RJKS అనునది QIJR కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి ఇచ్చిన ఐచ్ఛికాలలో AFLM దేనికి సంబంధించినది?

- A. YDJK
- B. ZEKL ✓
- C. BGMN
- D. ZGML

**Q100** General Intelligence & Reasoning

FANTAIL అనే పదంలోని ప్రతి అచ్చు ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణమే తర్వాత వచ్చే అక్షరానికి మార్చబడుతుంది మరియు ప్రతి హల్లు ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణమే ముందు వచ్చే అక్షరానికి మార్చబడుతుంది. అలా ఏర్పడిన అక్షరాల సమూహంలో ఎన్ని అక్షరాలు సరిగ్గా రెండుసార్లు కనిపిస్తాయి?

- A. రెండు
- B. సున్నా(ఏదీ లేదు)
- C. మూడు
- D. ఒకటి ✓

**Q101** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'CADS' అనేది '4689'గా మరియు 'DASH' అనేది '6985'గా కోడ్ చేయబడినచో, ఇవ్వబడిన కోడ్ భాషలో 'H' కి కోడ్ ఏమిటి?

- A. 5 ✓
- B. 9
- C. 8
- D. 6

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q102** General Intelligence & Reasoning

సుమిత్ పాయింట్ A నుండి బయలుదేరి తూర్పు వైపు 28 km నడిపాడు. ఆ తర్వాత అతను ఎడమవైపు తిరిగి 25 km నడిపి, ఎడమవైపు తిరిగి 29 km నడిపాడు. ఆ తర్వాత ఎడమవైపు తిరిగి 27 km నడిపి, చివరిగా ఎడమవైపు తిరిగి 1 km నడిపి పాయింట్ P వద్ద ఆగిపోయాడు. మళ్లీ పాయింట్ Aని చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి? (పేర్కొంటే తప్ప అన్ని మలుపులు 90-డిగ్రీల మలుపులు మాత్రమే.)

A. తూర్పు వైపు 3 km

B. పశ్చిమం వైపు 1 km

C. ఉత్తరం వైపు 2 km ✓

D. దక్షిణం వైపు 4 km

**Q103** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట తర్కం ప్రకారం 6 అనేది 32తో సంబంధం కలిగి ఉన్న విధంగానే, 2 అనేది 12తో సంబంధం కలిగి ఉంది. అదే తర్కాన్ని అనుసరించి, 9 అనేది కింది వాటిలో దేనితో సంబంధం కలిగి ఉంటుంది?

(**గమనిక**: సంఖ్యలను విడివిడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై పరిక్రియలు చేయాలి. ఉదా. 13 కి కలపడం/13 నుంచి తీసివేయడం/13 తో గుణించడం వంటి పరిక్రియలను 13 పై చేయవచ్చు కానీ 13ని 1 మరియు 3గా విడగొట్టి, ఆపై 1 మరియు 3లపై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

A. 47 ✓

B. 52

C. 45

D. 49

**Q104** General Intelligence & Reasoning

ఇచ్చిన శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది ఉండాలి?

25 44 39 58 53 ?

A. 82

B. 58

C. 77

D. 72 ✓

**Q105** General Intelligence & Reasoning

పాయింట్ A నుండి బయలుదేరిన లలిత్, ఉత్తరం వైపు 75 km డ్రైవ్ చేశాడు. ఆ తర్వాత ఎడమవైపు తిరిగి 80 km డ్రైవ్ చేసి, ఎడమవైపు తిరిగి 85 km డ్రైవ్ చేసి, ఆ తర్వాత ఎడమవైపు తిరిగి 89 km డ్రైవ్ చేసి, చివరిగా ఎడమవైపు తిరిగి, 10 km డ్రైవ్ చేసి, పాయింట్ P వద్ద ఆగిపోయాడు. మళ్లీ పాయింట్ A చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి? (పేర్కొంటే తప్ప, అన్ని మలుపులు 90-డిగ్రీల మలుపులు మాత్రమే.)

A. తూర్పు వైపుకు 11 km

B. పశ్చిమం వైపుకు 9 km ✓

C. పశ్చిమం వైపుకు 8 km

D. పశ్చిమం వైపుకు 10 km

**Q106** General Intelligence & Reasoning

ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహ జతల్లో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకే విధంగా ఉంటూ, తద్వారా ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర-సమూహ జత ఏది?
(గమనిక: భిన్నమైన పదాన్ని అచ్చులు, హల్లుల సంఖ్య ఆధారంగా గానీ, లేదా వాటి స్థానాల ఆధారంగా గానీ గుర్తించకూడదు.)

A. SX - UA

B. MI - OL

C. TC - VE ✓

D. JP - LS

**Q107** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'AIDS' అనునది '7192'గా, 'DASH' అనునది '9215'గా కోడ్ చేయబడినచో, ఇచ్చిన కోడ్ భాషలో 'H' కి కోడ్ ఏమిటి?

A. 1

B. 5 ✓

C. 2

D. 9

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q108** General Intelligence & Reasoning

L, M, N, D, E, F మరియు G అనే ఏడు పెట్టెలు ఒకదానిపై ఒకటి ఉంచబడతాయి, కానీ అవి అదే క్రమంలో ఉండవలసిన అవసరం లేదు. Fకి కింద రెండు పెట్టెలు మాత్రమే ఉంచబడ్డాయి. పై నుండి మూడవ స్థానంలో M ఉంచబడింది. Lకి తక్షణమే పైన D ఉంచబడింది. Nకి కింద, కానీ Gకి పైన ఒకానొక స్థానంలో E ఉంచబడింది. Mకి తక్షణమే పైన L ఉంచబడింది. క్రింది నుండి రెండవ స్థానంలో ఏ పెట్టె ఉంచబడింది?

A. D

B. E ✓

C. N

D. G

**Q109** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'CROW' అనునది '9863' గా, 'WORK' అనునది '3289' గా కోడ్ చేయబడినచో, ఇచ్చిన కోడ్ భాషలో 'K' కి కోడ్ ఏమిటి?

A. 3

B. 8

C. 9

D. 2 ✓

**Q110** General Intelligence & Reasoning

ఆంగ్ల అక్షరమాల క్రమం ఆధారంగా ఇచ్చిన శ్రేణిలోని ? స్థానంలో ఏమి రావాలి?

XGO FOW NWE VEM ?

A. DNI

B. DUM

C. DMU ✓

D. DMY

**Q111** General Intelligence & Reasoning

A, B, C, D, E, F మరియు G అనే ఏడుగురు వ్యక్తులు ఉత్తరాభిముఖంగా ఒక సరళ రేఖలో కూర్చున్నారు.
Cకి ఎడమవైపు ఇద్దరు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. F మరియు Eల మధ్య నలుగురు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. Cకి కుడివైపు రెండవ స్థానంలో B కూర్చున్నాడు. Aకి B తక్షణ పొరుగువాడు కాదు. Cకి తక్షణమే కుడివైపు D కూర్చున్నాడు. Aకి తక్షణమే కుడివైపు F కూర్చున్నాడు. A మరియు Dల మధ్య ఎంతమంది వ్యక్తులు కూర్చున్నారు?

A. ఎవరూ కూర్చోరు

B. ఒకరు

C. ఇద్దరు ✓

D. ముగ్గురు

**Q112** General Intelligence & Reasoning

ఇవ్వబడిన శ్రేణిలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

12 13 15 19 27 ?

A. 44

B. 45

C. 43 ✓

D. 42

**Q113** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,

'A + B' అంటే 'A అనువ్యక్తి B కి తల్లి',
'A – B' అంటే 'A అనువ్యక్తి B కి సోదరుడు',
'A x B' అంటే 'A అనువ్యక్తి B కి భార్య' మరియు
'A ÷ B' అంటే 'A అనువ్యక్తి B కి తండ్రి'.

'A ÷ B – C x D' అయితే, Dకి A ఏమవుతారు?

A. భార్యకి తల్లి

B. తల్లికి సోదరుడు

C. సోదరుడు

D. భార్యకి తండ్రి ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q114** General Intelligence & Reasoning

'I' అంటే '+', 'J' అంటే '×', 'K' అంటే '÷', మరియు 'L' అంటే '−' అయితే, ఈ క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

198 L 89 I (72 K 2) L 3 J 4 = ?

A. 142

B. 133 ✓

C. 130

D. 129

**Q115** General Intelligence & Reasoning

ఒక ప్రశ్న తర్వాత (I) మరియు (II) అను సంఖ్యలతో రెండు ప్రకటనలు ఇవ్వబడ్డాయి. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఇచ్చిన ప్రకటనలలో అందించిన సమాచారం సరిపోతుందో లేదో మీరు నిర్ణయించాలి. రెండు ప్రకటనలను చదివి, సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

ప్రశ్న: E, J, N, C మరియు K అనే 5 కర్రలు వేర్వేరు ఎత్తులను కలిగి ఉండగా, ఏ కర్ర అత్యంత పొట్టిగా ఉంటుంది?
ప్రకటన: (I) C కంటే K పొడవుగా ఉంటుంది.
ప్రకటన: (II) E కంటే ఒక కర్ర మాత్రమే పొట్టిగా ఉంటుంది. E అనేది C కంటే పొట్టిగా ఉంటుంది కానీ J కంటే పొడవుగా ఉంటుంది.

A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి కూడా సరిపోదు.

B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన I లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన II లోని సమాచారం మాత్రమే సరిపోదు.

C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి సరిపోతుంది (మరియు ప్రకటన I మాత్రమే లేదా ప్రకటన II మాత్రమే కాదు).

D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన IIలోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన Iలోని సమాచారం మాత్రమే సరిపోదు. ✓

**Q116** General Intelligence & Reasoning

ఇచ్చిన శ్రేణిలో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది రావాలి?

74 75 67 94 30 ?

A. 246

B. 155 ✓

C. 165

D. 264

**Q117** General Intelligence & Reasoning

ఈ క్రింది సంఖ్య, సంకేత శ్రేణిని పరిశీలించి, ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. లెక్కింపు ఎడమ నుంచి కుడికి మాత్రమే చేయాలి. సంఖ్యలన్నీ ఒక అంకె గల సంఖ్యలు.

(ఎడమ) * £ 8 € @ 1 8 8 © & 1 1 1 7 * 4 7 2 8 $ 8 & (కుడి)

ప్రతిదానికీ తక్షణమే ముందు ఒక సంఖ్య మరియు తక్షణమే తరువాత కూడా ఒక సంఖ్య ఉండేటువంటి సంకేతాలు శ్రేణిలో ఎన్ని ఉన్నాయి?

A. 4

B. 3

C. 2 ✓

D. 1

**Q118** General Intelligence & Reasoning

IGNITION అనే పదంలోని ప్రతి అచ్చును ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణమే ముందు వచ్చే అక్షరానికి మరియు ప్రతి హల్లును ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణమే తరువాత వచ్చే అక్షరానికి మార్చితే, అలా ఏర్పడిన అక్షరాల సమూహంలో కింది ఏ అక్షరం రెండుసార్లు కంటే ఎక్కువసార్లు కనిపిస్తుంది?

A. H ✓

B. U

C. Z

D. O

**Q119** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'CROW' అనునది '7513' గా, 'WORM' అనునది '7613' గా కోడ్ చేయబడింది. ఇచ్చిన కోడ్ భాషలో 'M' కి కోడ్ ఏమిటి?

A. 7

B. 6 ✓

C. 3

D. 1

**Q120** General Intelligence & Reasoning

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'PACE' అనునది '8471' గా, 'CAMP' అనునది '7412' గా కోడ్ చేయబడింది. ఇచ్చిన కోడ్ భాషలో 'M' కి కోడ్ ఏమిటి?

A. 2 ✓

B. 7

C. 4

D. 1

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play